జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 09 సెప్టెంబర్ 2025 పేజీలు : 14

2 లో..



## ప్రజావాణికి 63 ఫిర్యాదులు

# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

ర్యాలీలో భారీగా తరలి వచ్చిన యువకులు

ప్రవక్త జీవన విధానాన్ని అనుసరించాలని మత పెద్దల బోధన

2 లో..



## కేజీబీవీ పాఠశాల
# ఆకస్మిక తనిఖీ



కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో చదివే విద్యార్థినులను అన్ని రకాలుగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో చదివే విద్యార్థినులను అన్ని రకాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం ఆమె గుర్రంపోడు కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్, పరిసరాలను, వాష్ ఏరియా, పరిశుభ్రతను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో గడ్డి పెరగకుండా ఎప్ప టికప్పుడు ...మిగతా 9లో

## బైకు ఢీకొని లారీ కింద పడి దినసరి కూలి మృతి

**మఠంపల్లి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలం కొత్త దోనబండ తండా గ్రామానికి చెందిన బానోతు మక్తి మహిళ హుజూర్ నగర్ ప్రతిరోజు దినసరి కూలీగా వెళ్ళి లిఫ్ట్ అడిగి బైక్ పై వస్తు ఉండగా లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ రహదారి ముందర ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టగా క్రింద పడటంతో వెనకనే వస్తున్న లారీ ఆ మహిళా మీదగా వెళ్లడంతో మహిళ అక్కడికక్కడే మరణించడం జరిగింది. బైక్ నడుపుతున్న వ్యక్తికి గాయాలైనాయి. సమాచారం తెలుసుకున్న మఠంపల్లి ఎస్సై పి. బాబు తన సిబ్బందితో డెడ్ బాడీని హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు.

## వ్యవసాయ చరిత్రను
# తిరగరాసిన ప్రజా ప్రభుత్వం

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

రైతుల విషయంలో రాజి పడని రేవంత్ రెడ్డి ప్రభుత్వం

బయ్యన్న వాగు రిజర్వాయర్ నుండి గోదావరి జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యే మందుల

2 లో..





## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

2 లో..

# ప్రజావాణికి 63 ఫిర్యాదులు

జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):

సోమవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షిస్తూ జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్న శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.సోమవారం భూములకు సంబంధించి 26 ఫిర్యాదులు,ఎంపీడీవోలకు 10,వైద్య ఆరోగ్య శాఖ కి 4,మున్సిపల్ కమిషనర్లకి 3,ఇతర అధికారులకు 20 ఫిర్యాదులు,మొత్తం 63 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని,జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్,డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు,డిపి ఓ యాదగిరి,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి,డి సీ ఓ పద్మ, డి ఈ ఓ అశోక్,డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్,డి ఎస్ ఓ మోహన్ బాబు,ఈ డి ఎస్ సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్,సూపర్టిండెంట్లు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

పెద్దరావులపల్లిలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన కలెక్టర్

- మేస్త్రీ లకు ఎక్కువ రేటు ఇవ్వకూడదు

- ఇటుకకు జిల్లా స్థాయిలో నిర్ణయించిన రేటు మాత్రమే ఇవ్వాలి

- కలెక్టర్ హనుమంతరావు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)

నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వెంటనే త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం ఇందిరమ్మ ఇండ్లు ఎన్ని మంజూరీ అయ్యాయని, ఇప్పటివరకు ఎన్ని ఇండ్ల పనులు మొదలు అయ్యాయి, అవి ఏ ఏ దశల్లో ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంకా ప్రారంభించని ఇండ్లు ఎన్ని ఉన్నాయని అవి ఎందుకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని అడిగడం జరిగింది. వెంటనే లబ్ధిదారులందరూ ఇంటి పనులు కూడా త్వరగా మొదలు పెట్టేలా చూడాలి అని ఏఈ కి చెప్పారు. ఇప్పటి వరకు నిర్మాణ పనులు జరిగినంత వరకు లబ్దిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఇంటి నిర్మాణాలకు మేస్త్రీ లకు ఎక్కువ రేటు ఇవ్వకూడదు, ఇటుక రేటు కూడా జిల్లా స్థాయిలో రేటు నిర్ణయించమని అంత కంటే ఎక్కువ డబ్బు ఇవ్వకూడదు అని లబ్ధిదారులకు కలెక్టర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

ర్యాలీలో భారీగా తరలి వచ్చిన యువకులు

ప్రవక్త జీవన విధానాన్ని అనుసరించాలని

మత పెద్దల బోధన

భువనగిరి,సెప్టెంబర్ 8





(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలో జలీల్ పుర మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన,వేడుక ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా భక్తి గీతాలు,శాంతి సందేశాన్ని అందిస్తూ,భువనగిరి పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ జలీల్ పుర మసీదు,నుండి ప్రారంభమై సమద్ చౌరస్తా,కుమ్మరి వాడ నల్గొండ రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా నుండి జలీల్ పుర వరకు కొనసాగింది ర్యాలీలో,చిన్న పిల్లల తో సహా వృద్దులు పాల్గొని నారే తక్ బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన,సభ ప్రాంగణం లో ప్రముఖ న్యాయవాది అబ్దుల్ రహీం అడ్వకేట్,మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ,మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతి సందేశాన్ని ఇచ్చారని, ఇస్లాం అనేది శాంతి అని ఆనాడు,మొహమ్మద్ ప్రవక్త చెప్పారని ఇస్లాం మతం కాదని శాంతి,సందేశం అని వారు ఈ సందర్భంగా అన్నారు.ప్రతి పౌరుడు,శాంతి ద్వారా మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని మహమ్మద్ ప్రవక్త సూత్రాలను ప్రతి పౌరుడు పాటించాలని ప్రవక్త సన్మార్గంలో నడవాలని ప్రపంచ మానవులకి మహమ్మద్ ప్రవక్త ఆదర్శమని అన్నారు.యువత వారి అడుగుజాడల్లో ప్రయాణిం చాలని వారు కోరారు.అలాగే మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో మానవనియత విలువలు కనుమరుగు అయ్యాయని మానవ విలువలను కాపాడి ప్రపంచ శాంతికి తోడ్పాటు అందించే,విధంగా ప్రవక్త మార్గం లో ప్రజలందరు జీవించాలని పిలుపునిచ్చారు అనంతరం ఖదీమ్ జామియా ఇస్లామియా అరేబియా పాఠశాలలో కంప్యూటర్ విద్యను నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కమిటీ పెద్దలు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. అదే విధంగా పోలీస్ శాఖ వారి నుండి ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు,చేసినందుకు టౌన్ సిఐ రమేష్ ని మరియు ఇతర పోలీసు అధికారులను సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గౌరవధ్యక్షుడు ముస్తాక్ చౌదరి,ఉపాధ్యక్షుడు ముస్తఫా ఖాద్రి,షకీల్ కార్యదర్శి కాజం అహ్మద్,జాయింట్ సెక్రెటరీ ఇక్బాల్,అహ్మద్ గఫర్ చౌదరి,సాదిక్ అలీ,ఎండీ సలవుద్దీన్,అమీరుద్దీన్ కోశాధికారి రహీముద్దీన్ ఉస్మాన్,వలి బాబా సుజావద్దీన్,ఫహీం,గౌస్ టూఫిక్,ఖాదర్,సైఫుల్లాహ్ అఫ్రోజ్,ఇల్యాస్,సమీర్ జలీల్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఎండీ షానూర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ చరిత్రను తిరగరాసిన ప్రజా ప్రభుత్వం

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

రైతుల విషయంలో రాజీ పడని రేవంత్ రెడ్డి ప్రభుత్వం

బయ్యన్న వాగు రిజర్వాయర్ నుండి గోదావరి జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యే మందుల

తుంగతుర్తి, సెప్టెంబర్ 8,(ప్రజా జ్యోతి):

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలనని దీనికి ఏకకాలంలో చేసిన రైతు రుణమాఫీ చరిత్ర సాక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పేర్కొన్నారు. సోమవారం కొడకండ్ల మండలంలోని బయ్యన్న వాగు రిజర్వాయర్ స్టేజ్ 2 దగ్గర ఎస్సారెస్పీ కాల్వలకు గోదావరి జలాల సాగునీటిని నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తుంగతుర్తి నియోజకవర్గంలో 94 వేల ఎకరాలకు ఈ రిజర్వాయర్ ద్వారా నీళ్లు అందుతాయని తెలిపారు. రైతులు నీటిని వృధా చేయకుండా పంటలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో పారదర్శకత అభివృద్ధిలో ఆధునికత సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలు స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా పారే నీటితో గ్రామాల్లోని కుంటలు చెరువులు నిండే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. రైతులు ఎస్సారెస్పీ కాలువలకు గండ్లు పెడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఈ ఈ సత్యనారాయణ, డి ఈ నవీన్ కుమార్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తిరుమలగిరి పిఏసిఎస్ చైర్మన్ చంద్ర శేఖర్,తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, తుంగతుర్తి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, నాగారం మండల అధ్యక్షుడు తోడుసు లింగన్న,జిల్లా నాయకులు సుంకరీ జనార్దన్, ఇందుర్తి వెంకటరెడ్డి, జమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య, దాసరి శ్రీను,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొండా అనసూర్యమ్మ సేవలు మరువలేనివి.. బత్తినేనిహనుమంతరావు



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 8 ( ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన కామ్రేడ్ కొండా అనసూర్యమ్మ ,కమ్యూనిస్టు పార్టీ కి చేసిన సేవలు మరువలేనివని కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ లు అన్నారు, అనసూయమ్మ నివాస గృహములో సోమవారం సమస్మరణ సభ నిర్వహించారు ఈ సభకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ అనసూయమ్మ కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆమె మరణం తమ్మర గ్రామ శాఖకు తీరని లోటన్ని నాయకులు గుర్తు చేశారు గ్రామములో వారి కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు కట్టుబడి పనిచేసే కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు అనసూయమ్మ కూడా తుది శ్వాస వరకు పార్టీ ఆశయాలు కట్టుబడి జీవించారని గుర్తు చేశా రు ఈ కార్యక్రమంలో సిపిఐ తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ విశ్రాంతి ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు సిపిఐ నాయకులు పోతురాజు సత్యనారాయణ, గొట్టిముక్కల కోటి నారాయణ, తమ్మర గ్రామపంచాయతీ మాజీ వార్డు నెంబర్లు బంకా కరుణ, కొండా వెంకటరమణ, సయ్యద్ నాగుల మీరా, నిడిగొండ రామకృష్ణ, కుమారులు కొండా వెంకటేశ్వర్లు, యశోద, కొండా జాలయ్య, కొండా కోటేశ్వరరావు వెంకటరమణ, చిన్నం రవితేజ , తదితరులు పాల్గొన్నారు.

# జనని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యాలయ కెరస్పాండెంట్ కు ఘనంగా సన్మానం



**ఆలేరు, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి):**

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జనని స్వచ్ఛంద సేవా సంస్థ ( జె ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని ప్రగతి విద్యామందిర్ స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ కాయితీ ప్రభాకర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. గత 28 సంవత్సరాలుగా నిరంతర శ్రామికుడిగా, నిక్కచ్చిత పట్టుదలతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించినందుకు కృతజ్ఞతగా ఈ సన్మానం నిర్వహించినట్లు తెలిపారు సంస్థ అధ్యక్షుడు పేరపు ఆనంద్ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల జీవితాలకు బంగారుబాట వేసిన విద్యా కుసుమం ప్రభాకర్ రెడ్డి సార్ గారు నిజమైన విద్యా కోవిదుడు అని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మైదం భాస్కర్, కన్వీనర్ కమలాకర్, కార్యదర్శి మద్దూరి శ్రీకాంత్, సభ్యులు జూకంటి సంపత్, జూకంటి కృష్ణ, జూకంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి



**చిట్యాల సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని చిట్యాల తహసిల్దార్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆరూరి ప్రణీత్ మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే చిట్యాలకు జూనియర్ కళాశాల మంజూరైందని, భూసేకరణ కూడా చేశారని తెలిపారు. మండలంలోని విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుతున్నారని, కాలేజీ ఏర్పాటైతే పేద వారికి అనుకూలంగా ఉండి సమస్యలు పరిష్కారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శశికుమార్, రాము, విఘ్నేష్ పాల్గొన్నారు.

# ఆలేరు మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం



**ఆలేరు, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):**

69వ పాఠశాలల ఆలేరు మండల స్థాయి క్రీడోత్సవాలను సోమవారం ఆలేరు పట్టణంలోని జె ఎం జె పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మీ ప్రారంభిస్తూ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకొని మండలానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జె ఎం జె ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఆగ్నెస్, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, మాదాని జోసెఫ్, రీటా, వసంతకుమార్, ఆర్.కవిత, గడసంతల భాస్కర్, విజయలక్ష్మి, వరలక్ష్మి, సందీప్, కవిత, సుహాసిని, శ్రీలత, శివకుమార్, భీమేష్ పాల్గొన్నారు.

## సోమ వీరమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 8 ( ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని చౌటబాయి గ్రామానికి చెందిన సోమ నర్సిరెడ్డి మాతృమూర్తి వీరమ్మ అకాల మరణంతో మృతిచెందగా ఆమె పార్థివదేహానికి నార్కట్ పల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కలి వెంకన్న, ముక్కెర మహేష్, ముంత పాపయ్య, దూదిమెట్ల వెంకటేశ్వర్లు, తెలుసురి నరసింహ, సోమ లక్ష్మారెడ్డి, సోమరాంరెడ్డి, సోమ సత్తిరెడ్డి, గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పుట్టయ్య, వెంకట్ రెడ్డి, సోమ వెంకటరెడ్డి, పాల్గొన్నారు.



# గొప్ప మేధావులను సమాజానికి అందించేది ఉపాధ్యాయులే



**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు జానకి ఘన సన్మానం**

**చిట్యాల సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం వట్టిమర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాల అవార్డు స్వీకరించిన సందర్భంగా సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి,ఎం పి ఎల్ పరిశ్రమ విపి అజయ్ కుమార్ జిఎం సదన్ బాబు ఆమెను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వానికి విజ్ఞానాన్ని అందించేది ఒక్క ఉపాధ్యాయులే అన్నారు. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలనే జీవిత సత్యాలను నేర్పించేది ఉపాధ్యాయులు అన్నారు గొప్ప గొప్ప మేధావులను సమాజానికి అందించేది ఒక ఉపాధ్యాయులే అన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి మేడం, ఎంపీ ఎల్ పరిశ్రమ ప్రతినిధులు జోగారావు, సాగర్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న హరిబాబు

**మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న హరిబాబు**

ఆలేరు, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆలేరు పట్టణానికి చెందిన ప్రిన్సిపాల్ హరిబాబు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నారు. అవార్డును తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనులు, భూవిజ్ఞాన శాఖల మంత్రి డా. జి. వివేక్ స్వయంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ %డ% ఫ్యాక్టరీస్ ( ఎల్ ఈ టి ఎఫ్) విభాగ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. దానా కిశోర్ కూడా హాజరై ప్రిన్సిపాల్ హరిబాబును అభినందించారు. అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ మాట్లాడుతూఈ గుర్తింపు నాకు గౌరవం, ఆనందం కలిగించింది. విద్యారంగంలో మరింత సేవ చేయడానికి ఇది నాకు ప్రేరణనిస్తోంది. మా విద్యార్థుల విజయమే నా నిజమైన బహుమతి అని పేర్కొన్నారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని పలువురు విద్యా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.



# యువకుని ప్రాణాలు కాపాడిన మలక్పేట్ యశోద ఆసుపత్రి వైద్య బృందం

### అరుదైన ఆపరేషన్ చేసి యువకుడ్ని పూర్వస్థితికి తీసుకువచ్చిన వైద్య బృందం

### వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పవన్ కుటుంబ సభ్యులు





**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడినవ్యక్తిని హైదరాబాద్ లోని మలక్పేట్ యశోద ఆసుపత్రిలో ఆ యువకుడికి మెరుగైన వైద్య చికిత్స అందించి అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో పూర్వస్థితికి తీసుకువచ్చి యధావిధిగా ఆ యువకుడు తన పనులు తను చేసుకునేలా చేసిన మలక్పేట్ యశోద ఆసుపత్రి వైద్య సిబ్బందికి యువకుని తల్లిదండ్రులు వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు,తెలుపుతున్నారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ సోమవారం విజయ విహార్ అతిథి గృహంలో ఏర్పాటు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, అనంతరం యశోద ఆసుపత్రి వైద్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూహైదరాబాద్ మలక్ పేట్ యశోదా ఆసుపత్రి వైద్య బృందం రోడ్డు ప్రమాదాలు ప్రాణాంతకమైన గాయాలకు దారితీస్తాయి. ముఖ్యంగా,ఫీమోరల్ ఆర్టరీ చీలిపోవడం, తీవ్రస్థాయిలో ఎముకల విరగడం వంటి అత్యవసర పరిస్థితిలో సరైన వైద్య సేవలు అందించకపోతే రోగి ప్రాణాలు పోవచ్చు లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించ వచ్చు.ఆలాంటి సందర్భాల్లో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే వైద్యుల్ని సంప్రదించాలి,అని తెలిపారు,ప్రజలకు హెల్త్ ఇన్సూరెన్స్ కూడా చాలా ముఖ్యమైనది, అనారోగ్య స్థితిలో ఉన్నవారికి హెల్త్ ఇన్సూరెన్స్ ఎంతగానో తోడ్పడుతుంది, నల్గొండ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన 20 ఏళ్ల మోకరాల పవన్ ప్రాణాలను కాపాడటమే కాక,అతని కాలును కూడా రక్షించగలిగం 25-05-2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో రోగికి ఎడమ కాలు తొడ భాగంలో ఎముక విరగడంవల్ల,ఫీమోరల్ ఆర్టరీ చీలికవల్ల రక్తప్రసరణ ఆగిపోయి ప్రాణాంతక పరిస్థితి ఏర్పడింది.అటువంటి స్థితిలో అతని కాలు దక్కడమే చాలా కష్టం.ఆ పరిస్థితిలో అతని కాలును యశోద వైద్యుల బృందం,ద్వారా రక్షించాం.హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్న ఆధునిక ట్రామా,వాస్క్యులర్,ఆర్థోపెడిక్,ప్లాస్టిక్ సర్జరీ సేవలు,క్రిటికల్ కేర్,సమగ్ర పునరావాస వైద్య సేవలకు,మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందం నైపుణ్యాలకు,నిబద్ధతకు అద్భుతంగా వ్యవహరించాం,ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,నిపుణులైన యశోదా వైద్య బృందం,వెల్లడించారు అత్యంత క్లిష్టతరమైన జబ్బులు,వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు,వాసుకిరణ్ రెడ్డి 9705771230 .9949998378.

# అర్హులైన పేదలకు ఇలస్థలాలు పంపిణీ చేయాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య





**చిట్యాల సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం నాడు చిన్న కాపర్తి గ్రామానికి చెందిన అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు మాట్లాడుతూ ఇరువై సంవత్సరాల క్రితం పేదల ఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమికి పట్టాలు పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఎన్ని రకాల ఆందోళనలు చేసినా ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వకపోతే, ప్రజలందరినీ సమీకరించి గుడిసెలు వేయవలసి వస్తోందని హెచ్చరించారు. పదిహేనున్నర ఎకరాల భూమి లో ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనం, రైతు వేదిక భవనం,పల్లె పకృతి వనం, క్రీడా మైదానం తో పాటు విద్యుత్ సబ్ స్టేషన్ లకు స్థలం కెటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ కృష్ణా నాయక్ కు వినతి పత్రం అందజేశారు.జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ లో దృష్టి కి ఈ విషయం తీసుకెళ్ళి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ మండల నాయకులు రంగాపురం భాస్కర్, బిజెపి నాయకులు పాకాల నర్సింహా, కాంగ్రెస్ నాయకులు శిరసు ఇద్దయ్య, సిపిఎం నాయకులు కోనేటి రాములు,రూపని ఇద్దయ్య, పార్వతమ్మ, ప్రమీల, లోడే విష్ణుమూర్తి, హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్

భువనగిరి,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి)మొహమ్మద్ ప్రవక్త సల్లేల్లాహు అలైహువా సల్లం జన్మదిన వేడుకల్లో భాగంగా భువనగిరి పట్టణం లో ముస్లిం ల భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ లో యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతు ప్రపంచ మానవాళికి శాంతి సందేశం పంపిన మహోన్నత వ్యక్తి మొహమ్మద్ ప్రవక్త అని అన్నారు.ఈరోజు ప్రపంచం మొత్తం లో ఇస్లాం నడుస్తుంది అంటే ఆయనే కారణమని అన్నారు.ఇస్లాం అంటే మతం కాదని శాంతి అని అన్నారు. అదే విధంగా ప్రజలందరు కూడ ప్రవక్త అడుగు జాడల్లో నడవాలని ఒకరికొకరు సహాయం చేయాలనీ అన్నారు.అలాగే ఈ యొక్క ర్యాలీ కి సహకరించి బందోబస్త్ కల్పించిన పోలీస్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రముఖ న్యాయవాది ఎండీ రహీం,ఉర్దూ మీడియం పాఠశాల అధ్యక్షులు ఇక్బాల్ చౌదరీ నాయకులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఎండీ షానూర్ బాబా,ఎండీ వసీమ్ పెద్ద ఎత్తున ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థకు చేరిన ఇల్లు... ఆదుకోవాలని వేడుకోలు

**అనంతగిరి సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి:**

శిథిలావస్థకు చెరిన ఇల్లు ఎప్పుడు కూలుతుందో తెలియక క్షణక్షణం భయం భయంగా కాలం వెల్లదీస్తున్నానని కాంగ్రెస్ ప్రభుత్వం దయవుంచి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన దేవపంగు ధనమ్మ కోరుతున్నారు మాకు ముగ్గురు పిల్లలు ఉన్నారని వ్యవసాయ భూమి ఏమీ లేదని కూలి చేసుకొని జీవితం వెల్లదీస్తున్నానని ఉన్న ఇల్లు పూర్తిగా పెచ్చులు ఊడి ప్రమాదకరంగా మారిందని గట్టిగా వర్షం వస్తే కూలిపోతుందేమోనని భయాందోళన మధ్య బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నామని ఈ ఇంట్లో 40 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్నాం ప్రస్తుతం ఇల్లు శిథిలావస్థలో చేరిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చి వారి జీవన ప్రయాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నప్పటికీ మా బతుకులు మారడం లేదని ధనమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా గ్రామ నాయకులు అధికారులు కోదాడ శాసనసభ్యులు చొరవ తీసుకొని మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.





# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) : సంస్థ నారాయణపురం మండలంలోని సేరిగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పెనువెల్లి సురేష్ కుటుంబానికి గ్రామస్తులు 47 వేల రూపాయల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు . అదేవిధంగా గ్రామానికి చెందిన కర్తాల స్వామి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా అతనికి 23 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరికలు



**తుంగతుర్తి, సెప్టెంబర్ 8,(ప్రజా జ్యోతి):**

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీ లో ప్రజలు పెద్ద ఎత్తున చేరుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు అన్నారు. సోమవారం మండల పరిధి లోని కర్విరాల గ్రామంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల నుండి దాదాపు 100మంది పైగా యువకుల కు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. దేశాభివృద్ధి ఒక్క బీజేపీ పార్టీ తోటే సాధ్యమని అన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుల మహేందర్,ఎల్లబోయిన బిక్షం, పూసపల్లి శ్రీనివాస్, ఉప్పుల లింగయ్య, పెండెం యాదగిరి, నెల్లూరి ప్రకాష్,బోనగిరి రాజు, వెలుగు సోమయ్య,వెలుగు నరసయ్య, వగలగాని నగేష్,వెలుగు శ్రీకాంత్, వెలుగు మధుసూదన్, వెలుగు లోకేష్, మోర రాజశేఖర్, కుక్కల వీరేష్, కుక్కల నాగరాజు, వెలుగు మురళి,శాగంటి వినోద్,శాగంటి చంటి, వెలుగు మధు, వెలుగు వెంకన్న, వెలుగు భీమయ్య, వగలగాని వెంకన్న, దిలీప్ పలువురు బిజెపి పార్టీలో చేరారు.

# వ్యవసాయ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సిపిఐ

చిట్యాల సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి): వ్యవసాయ కార్మిక సమస్యలపై చిట్యాల తహసిల్దార్ జి. కృష్ణ నాయక్ కు సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వము నిధులను రెండు లక్షల కోట్ల పైచిలుకు కేటాయించి 200 రోజుల పనిని కల్పించి రోజు వారి కూలి 700 రూపాయలు అలాగే ఉపాధి హామీ పట్టణ ప్రజలకు కూడా వర్తింపజేయాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల మహిళపై జరుగుతున్న దాడులను అరికట్టాలి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలుపరిచి వ్యవసాయ కార్మిక కుటుంబానికి 12 వేలు ఇవ్వాలీ, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధాప్య పెన్షన్ 4 వేలకు పెంచి వికలాంగులకు 6 వేలు ఇవ్వాలని అన్నారు. మహిళలకు గృహలక్ష్మి 2500 రూపాయలు ఇవ్వాలి అలాగే పేదలు సాగు చేసుకున్న భూములకు పట్టాలు ఇచ్చి ప్రభుత్వం భూమి లో గుడిసెలు వేసిన వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి పక్కా ఇళ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్,జిల్లా సత్యం, దేశగోని బాలరాజు, బొలుగురి లింగయ్య, ఏళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.



# సిలిండర్ పేలి ఇళ్లు పూర్తిగా దగ్ధం

## ఆరు లక్షల ఆస్తి నష్టం

### మానవత్వం చూపిన మాజీ సర్పంచ్ 50 వేల ఆర్థిక సాయం





మిర్యాలగూడరూరల్ సెప్టెంబర్08, (ప్రజాజ్యోతి):
మిర్యాలగూడ మండలం శ్రీనివాస నగర్ గ్రామంలో సోమవారం కొప్పిశెట్టి సత్తిబాబు ఇంట్లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలిపోయి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.ఇంట్లో వున్న వస్తువులు, బంగారం ,వెండి, దుస్తులు, బియ్యం, గడ్డివాము, తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. సుమారు 6 లక్షల వరకు ఆస్తి నష్టంసంభవించిందని బాధితుడు సత్తిబాబు తెలిపారు. రోజువారి కూలీ చేసుకుని జీవనం సాగిస్తున్నామని, ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సత్తిబాబు మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకున్న మాజీ సర్పంచ్ ఇల్లు పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలాన్ని శ్రీనివాస్ నగర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెంకటరమణ చౌదరి ( బాబి) సందర్శించారు. కట్టుబట్టలతో మిగిలిన సత్తిబాబు కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తిబాబు పేద కుటుంబానికి చెందిన వాడని రోజువారి కూలి చేసుకొని జీవనం సాగిస్తున్నాడని, ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదని, సుమారు 6 లక్షల ఆస్తి నష్టంజరిగిందని అధికారులు సత్తిబాబుకు ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయంఅందించాలని కోరారు.

# మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా పాఠశాలలను సందర్శించాలి

## ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి వహించేలా అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా పాఠశాలలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి



కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఎప్పటిలాగే జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లాలో జ్వరాలు ప్రత్యేకించి టైఫాయిడ్ కేసులు పెరుగుతున్నాయని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి వహించేలా అవగాహన కల్పించాలని, రక్షిత మంచినీరు తాగే విధంగా ఆర్డబ్ల్యూఎస్ శాఖ, పరిశుభ్రత గురించి పంచాయతీరాజ్ శాఖ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో శానిటేషన్ నిరంతరం నిర్వహించాలని అన్నారు. మండలాలకు వెళ్ళినప్పుడు ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా వారి పరిధిలోని విద్యా సంస్థలను సందర్శించాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఇంకా వీలైనన్ని ఎక్కువ దరఖాస్తులు స్వీకరించాలని, ఈ



అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని చెప్పారు. ఈనెల 13న జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద బాగా పనిచేసిన ఉద్యోగులను మంత్రుల ద్వారా సన్మానించడం జరుగుతుందని ఆమె తెలిపారు. వివిధ శాఖలలో పని చేస్తూ గ్రామ పాలన అధికారులుగా నియమించబడిన వారిని వెంటనే విధుల నుండి విడుదల చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, ఇన్చార్జి డిఆర్వో వై. అశోక్ రెడ్డి, ఆర్డీవో రమణారెడ్డి, శ్రీదేవి, గృహనిర్మాణ శాఖ పిడి రా, జ్ కుమార్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా ఈ సోమవారం మొత్తం 87 ఫిర్యాదులు రాగా, 55 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించి వచ్చాయి. 32 ఫిర్యాదులు వివిధ శాఖలకు సంబంధించి ఉన్నాయి.



# గ్రామ సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కి వినతి

**అనంతగిరి,సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి):**




అనంతగిరి మండలంలోని గ్రామాలలో సమస్యలను పరిష్కరించాలని అనంతగిరి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సోమవారం అమీనాబాద్ గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాటలో భాగంగా సమస్యలపై సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా రాపోలు సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలన్నారు రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు గ్రామాలలో మురుగునీరు డ్రైనేజీ కాలువలో చెత్త నిండి ఉన్నదని ఆ చెత్తను తొలగించాలన్నారు అదేవిధంగా రైతులకు సకాలంలో యూరియా అందించాలన్నారు అనంతరం గ్రామంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అనంతగిరి మండల తహసిల్దార్ హిమబిందు కి వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి సాదే కోటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు జుట్టు కొండ వీరయ్య, గోపతి బిక్షమయ్య, కొండమడుగుల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జడ్పిటిసి ఓటర్ల ముసాయిదా పై సమావేశం ఏర్పాటు ఎంపీడీవో ఉమేష్ కుమార్



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 8 ( ప్రజా జ్యోతి ):**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఉమేష్ కుమార్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించిన ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా పై వివిధ రాజకీయ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్ల సంఖ్య 43, 772, అందులో స్త్రీలు 22, 2 63, పురుషులు 21, 508, మొత్తం ఎంపీటీసీలు 15, జడ్పిటిసి ఒకటి, ఎంపీటీసీలు మూడు, అందులో(1) 3. 332,(2)2790,(3)2,868 మొత్తం:8 కేంద్రాలను ఏర్పాటు చేశామని, వచ్చిన వారిలో ఎలాంటి సందేహాలు లేకుండా, వచ్చిన వాళ్ళ ఉద్దేశాను తెలిపారు అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ సుధాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, సిపిఎం జిల్లా నాయకులు చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు, బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పుల్లెంల వెంకట్ గౌడ్, గెల్లి మల్లేష్, జనసేన పార్టీ మండల నాయకుడు శివకృష్ణ, మేడబోయిన అశోక్, నడిగోటి సురేష్, సోమనబోయిన సురేష్, పరమేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలంటూ ధర్నా

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):**

గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆద్యుడు అయినటువంటి బాలగంగాధర్ తిలక్, చత్రపతి శివాజీ ల ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగించి అవమానించిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వహకులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కనగల నారాయణ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా విగ్నేశ్వరుడి శోభాయాత్రకు స్వాగతం, వీడ్కోలు పలకడానికి ఏర్పాటుచేసిన వేదికలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, హిందూ సంఘాలను సంప్రదించకుండా ప్రోటోకాల్ పాటించకపోగా విగ్నేశ్వరుడి ఫోటోతో కూడిన దేశ నాయకుల ఫ్లెక్సీ ని కాంగ్రెస్ నాయకుల




మాటలు విని దౌర్జన్యంగా కమిషనర్ తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారం రోజుల్లో బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగాచార్యులు, సీతారామిరెడ్డి, నవీన్, పుల్లారావు, సతీష్,నాగేశ్వరరావు, వీరబాబు, లక్ష్మణ్, యాద వేణు, మహేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ వైర్ల వల్ల తీవ్రంగా నష్టపోతున్నాం

## ఇండ్లు కట్ట లేకపోతున్నాం అని ఆందోళన

## విద్యుత్ వైర్లు తొలగించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతి

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 08, (ప్రజాజ్యోతి) : తమ ప్లాట్లలో నుంచి వెళుతున్న విద్యుత్ వైర్ల కారణంగా తాము తీవ్రంగా నష్టపోతున్న ట్లు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఫ్లాట్ల నుంచి విద్యుత్ లైన్ వెళ్తున్నదని దీనితో తమ ఇండ్లను నిర్మించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో ఉన్న ఫలక్నామా కాలనీలో విద్యుత్తు లైను స్తంభాలు ప్లాట్ల మధ్యలో నుంచి వెళుతున్నాయని తెలిపారు. ఈ విద్యుత్తు లైన్ వలన సుమారు 15 ప్లాట్లల్లో ఉన్న లబ్ధిదారులు ఇండ్లను నిర్మించుకోలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ వైర్లను తొలగించాలని ఇప్పటికే అనేకసార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. అయినా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. మండల కేంద్రమైనందున రోజు రోజుకు జనాభా పెరిగిపోతుందని, అందుకు అనుగుణంగా ఇండ్ల సంఖ్య పెరుగుతున్నదని తెలిపారు. గతంలో ఉన్న ఈ విద్యుత్ స్తంభాలను తొలగించి ఇండ్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఈ విద్యుత్తు లైన్ వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు.

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కల్పించుకోవాలి**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కల్పించుకొని తమ ప్లాట్లు మంచి వెళ్తున్న విద్యుత్ వైర్లను తొలగించాలని ఫ్లాట్ యజమాని కొర్ర లాలు నాయక్ కోరారు. విద్యుత్ అధికారు లు తాము చెప్పిన వినడం లేద ని వివరించారు.





# బిజెపి ఆధ్వర్యంలో మంత్రి దిష్టి బొమ్మ దహనం



**చిట్యాల సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఇతర మతస్థుల గురించి మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతున్న సమయంలో అభ్యంతరం వ్యక్తం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి పై పోలీసులు కాంగ్రెస్ నాయకులు చేసిన దాడికి నిరసనగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో చిట్యాల బిజెపి మండల అధ్యక్షుడు పీక వెంకన్న ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మంత్రి మాట్లాడుతూ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు హిందువులను అవమానకరంగా మాట్లాడినందుకు హిందూ సమాజానికి తక్షణమే మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల లింగస్వామి, ఆకుల వెంకన్న,అశోక్ గౌడ్, గడీగల కోటేష్ శ్రీనివాస్, కొరబోయిన లింగస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కాసం వెంకటేశ్వర్లు యాదవ్ నియమాకం

**గుండాల సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కాసం వెంకటేశ్వర్లు యాదవ్ నియమించిన సందర్భంగా గుండాల మండలం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు జక్కుల రామచందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా వ్యాప్తంగా ముసాయిదా ఓటరు, పోలింగ్ జాబితాల ప్రదర్శన

### ఈనెల 10న తుది జాబితా విడుదల

### అఖిలపక్ష సమావేశంలో వెల్లడించిన జడ్పీ సీఈవో

**నల్లగొండ, సెప్టెంబర్ 08,( ప్రజాజ్యోతి, నల్లగొండ ప్రతినిధి):**





రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రాదేశిక నియోజకవర్గాల వారిగా ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాను, జిల్లా వ్యాప్తంగా ఆయా మండల ప్రజా పరిషత్తు కార్యాలయాలు, జిల్లా ప్రజాపరిషత్తు కార్యాలయాలలో ప్రచురించినట్లు జిల్లా పరిషత్ సీఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, ఓటరు జాబితాలను ఈనెల 6న ప్రచురించిన నేపథ్యంలో సోమవారం అయన తన చాంబర్ లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ముసాయిదా జాబితా ప్రకారం నల్గొండ జిల్లాలో మొత్తం 33 మండలాలకు 33 జెడ్పిటిసిలు, 33 ఎంపీపీలు ఉన్నాయని, 353 ఎంపీటీసీలు ఉన్నాయని, మొత్తం 1956 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పది లక్షల 73,506 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల పై ఈ నెల 6 నుండి 8 వరకు అభ్యంతరాలనుస్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 9 న అభ్యంతరాల పరిష్కారం,10 న తుది ఓటరు జాబితాను,పోలింగ్ కేంద్రాల జాబితాను మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ లలో ప్రచురించడంజరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. ఓటరు జాబితాలో మార్పు చేర్పులు చేసే అధికారం తమకు లేదని, సంబంధిత ఆర్డీవోలు ఈఆర్వోల ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 353 ఎంపీటీసీలకు సంబంధించి పూర్తి వివరాలను ముందుగానే తమకు ఇవ్వాలని, ఏ బూతు ఏ గ్రామంలోకి వస్తుందో జాబితా ఇవ్వాలని, ముసాయిదా ఓటరు జాబితా సైతం రాజకీయ పార్టీలకు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి గుమ్మల మోహన్ రెడ్డి, బిజెపి నుండి లింగస్వామి, పి మోహన్ రెడ్డి, ఎం వెంకటేశం, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ఎస్ కే ఆర్ అన్సారి, ఏ. రవీందర్, బీఎస్పీ నుండి భీమ్ ప్రసాద్, కిరణ్, టిడిపి నుండి మల్లికార్జున్, రఫీ, సిపిఐ నుండి శ్రవణ్ కుమార్, సిపిఐఎం నుండి పీ. నర్సిరెడ్డి, డి ఎస్ పి నుండి డి. వంశీ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తా నరసింహారెడ్డి కి నివాళు లర్పించిన గుత్తా సుఖేందర్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి





**చిట్యాల సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుత్తా నర్సింహా రెడ్డి ఆదివారం మరణించారు. ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహా దారులు వేం నరేందర్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం, మథర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గుత్తా దేవేందర్ రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, మర్రి రమేష్, మేడబోయున శ్రీను, ఉయ్యాల నరేష్, బోయ స్వామి, ఎలిమినేటి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

**మునుగోడు, సెప్టెంబర్, 08(, ప్రజా జ్యోతి)**

పూర్వ టెన్త్ క్లాస్ విద్యార్థులు ఉపాధ్యాయ టీచర్లకు ఘన సన్మానం మునుగోడు మండలంలో కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ టీచర్లు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు తీసుకున్న వి.అపర్ణకి టీచర్లకు 2006-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వ బడి లో చదువుకున్న విద్యార్థులకు మంచి భవిషత్తు ఉంటది ప్రభుత్వ బడులో చదివినా వారు ఉన్నత స్థాయి ఎదుగుతారు మనిషి జీవితంలో ఉపాధ్యాయ సేవలు మరువలేనివి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో. కంచర్ల సందీప్, దుబ్బ పురుషోత్తం, రెడ్డిమల్ల వెంకటేష్, పందుల నరసింహ, పందుల రవిశంకర్, ఉపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.




# సరిపడా యూరియా అందించి ఆయకట్టును ఆదుకోండి...!

### మంత్రిని కోరిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల

మిర్యాలగూడ, సెప్టెంబర్ 08,( ప్రజాజ్యోతి ): నియోజకవర్గంలో ఆయకట్టు రైతాంగం యూరియా కోసం పడుతున్న ఇబ్బందులకు చలించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సోమవారం ఖమ్మం వెళ్లి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని మిర్యాలగూడ నియోజకవర్గంలో అత్యధికంగా రైతులు వరిసాగు చేస్తుంటారని, కాగా యూరియా రైతులకు సరిపడా అందటం లేదని, ఇబ్బందులు పడుతున్నారని ఈ ఇబ్బందులు తొలగించేందుకు ఎక్కువ మొత్తంలో యూరియా సరఫరా చేయాలని కోరారు. ఎంతో స్పందించిన మంత్రి తుమ్మల సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రెండు మూడు రోజుల్లో కావలసినంత యూరియా అందించి మిర్యాలగూడ నియోజకవర్గం రైతుల సమస్యలు తొలగించాలని ఆదేశించారు. మంత్రి స్పందన పై ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆయనకు ధన్యవాదాలు తెలిపి, హర్షం వ్యక్తం చేశారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - డి ఈ వో బొల్లారం బిక్షపతి

హాలియా,సెప్టెంబర్8(ప్రజా జ్యోతి) : వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి అనుముల మండల ప్రత్యేక అధికారి బొల్లారం బిక్షపతి సూచించారు.సోమవారం హాలియా ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని గ్రామ కార్యదర్శులతో పరిసరాలు వీధుల పరిశుభ్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు వరదల ప్రభావం వలన గ్రామాలలో ఈగలు దోమలు పురుగులు పెరిగి వ్యాధులు సోకకుండా ప్రజలను జాగ్రతం చేస్తూ గ్రామాలలో పిచికారి చేయాలని సూచించారు.దీంతో పరిసరాలు వీధులను శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలకు సలహాలు ఇవ్వాలని తెలిపారు. వ్యాధులు ప్రబలితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడి సలహాలు తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో ఎండిఓ సుజాత,ఆయా గ్రామాల కార్యదర్శులు,మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమ రవాణాదారులతో మగువలు జాగ్రత్త?..- గో ఇండియా డైరెక్టర్ మేరీ

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)**

మానవ అక్రమ రవాణాదారులు అనేక రూపాల్లో ఉండవచ్చని, కాబట్టి మగువలు జాగ్రత్త?. ఎవరిని నమ్మకూడదని గో ఇండియా డైరెక్టర్ మేరీ హెచ్చరించారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూర్ గ్రామంలో గ్రాస్‌రూట్ స్టేక్‌హోల్డర్స్ శిక్షణ కార్యక్రమంలో మేరీ పాల్గొని మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా ప్రధానంగా మగువల లైంగిక దుర్వినియోగం, అవయవాల దోపిడీ కోసం మరియు చిన్నారులను అభ్యర్థన (భిక్షాటన) కోసం జరుగుతుందని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఇది మన అందరి బాధ్యత అన్నారు. ఇంకా అందరికీ అవగాహన కల్పించడం కోసం గో ఇండియా మరియు మై ఛాయిస్ ఫౌండేషన్ “సేఫ్ విలేజ్” కార్యక్రమాల ద్వారా నిరంతరం పని చేస్తోందని సూచించారు. ఎక్కడైనా అక్రమ రవాణా చేస్తున్నారని అనుమానం



వచ్చినా, వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1800-419-8588 కు కాల్ చేసి తెలియజేస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడినవారు అవుతారాని కోరారు. ఈ కార్యక్రమంలో గో ఇండియా సభ్యులు వెంకటేశ్, నవీన్, అపర్ణ, రాణి, భవానీ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన గ్రామ పాలన అధికారులు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ మండలానికి కేటాయించబడిన గ్రామ పాలన అధికారులు సోమవారం పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టి విధుల్లో చేరారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ రెవెన్యూ అధికారులుగా పనిచేస్తున్న వారిని రాష్ట్రవ్యాప్తంగా తొలగించి వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి, వీఆర్వోల స్థానంలో గ్రామ పాలన అధికారుల వ్యవస్థను తీసుకువచ్చారు. దానిలో భాగంగా గతంలో విఆర్వోలుగా పనిచేసిన వారిని డిపార్ట్మెంట్ పరీక్ష నిర్వహించి తిరిగి గ్రామ పాలన అధికారులుగా తీసుకున్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలో 16 మంది 23 గ్రామపంచాయతీలకు పాలన అధికారులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ కుమార్ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి వారు నిర్వహించాల్సిన విదులపై వివరించారు.

# ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):**

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ బ్రాంచ్ నూతన కార్య వర్గాన్ని సోమవారం సాయంత్రం ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు గా వి. విజయ శంకర్ ఉపాధ్యక్షులుగాకె. ఉపేంద్ర రావు,ప్రధాన కార్య దర్శి బి, కన్నయ్య సంయుక్త మొదటి కార్య దర్శి గా ప్రసాద్ అదనపు కార్య దర్శి గా సందీప్ కుమార్ కోశాధికారి గా ఎల్లేష్ మహిళా సంఘం కన్వీనర్ గా సువర్ణ రాణి కార్య వర్గ సభ్యులు గా శ్రీనివాస్, నాగ శ్రీనివాస్ హుస్సేన్ బీ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ ను బ్రాంచ్ మేనేజర్ గారు రమేష్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ లు సంజీవయ్య మరియు శ్రీనివాస్, రాము, క్లాస్ 1 అధికారులు. అమర్ సింగ్ తో పాటు డెవలప్ మెంట్ అధికారుల సంఘ నాయకులు బి సైదా, సైదులు, రమేష్, ఆదినారాయణ, నవీన్ లు మరియు ఏజెంట్ సంఘ ప్రతినిధులు సూర్య నారాయణ, రమణ రెడ్డి,మోహన్ రెడ్డి, చిలకలశ్రీనివాస్ రెడ్డి, మల్లేష్‌తదితరులు అభినందనలు తెలుపుతూ సన్మానం చేశారు.







# యూరియా కోసం రైతులు రాస్తారోకో ఆందోళన

## రైతులకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నరి నాయక్

**పాలక వీడు, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):**

తెలంగాణాలో సకాలంలో వర్షాలు రావటం, సాగర్ ఆయకట్టు కింద అన్ని వరి పంటలు ఎక్కువగా వేయడం, వరి నాట్లు అయిపోయి యూరియా కోసం రైతులు సహకార సంఘాల చుట్టూ తరగడం జరుగుతుంది. యూరియా సకాలంలో వేస్తేనే వరి పైరు బాగుతుంది.యూరియా డిమాండ్ కి తగ్గ సప్లయ్ ని ప్రభుత్వం చేయలేకపోవటం పోవటం వల్లనో, యారియా కొరత రాష్ట్రం అంతటా కనిపిస్తున్న సత్యం.గత 15రోజుల నుండి రోజూ మండల కేంద్రంలోని సహకార సంఘం వద్ద ఉదయం 5గంటలకే రైతులు లైన్ కట్టి నిలబతున్నారు. వచ్చిన యూరియా వచ్చినట్లే ఇస్తున్నా రైతులు రోజు రోజుకి ఎక్కువ అవుతున్నారే కానీ తగ్గటం లేదు.సోమవారం రోజున ఉదయం 4గంటలకే వెళ్లి రైతులు లైన్ నిల్చున్నా యూరియా అందలేదని రోడ్డు మీదకు వచ్చి ధర్నా చేశారు. ఈ ధర్నాకు సి పి ఎం మండల ప్రధాన కార్యదర్శి కండగట్ల అనంత ప్రకాష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రామావత్ నరి నాయక్ లు సంఘీభావం తెలుపుతూ రైతులకు మద్దతు గా ధర్నాలో పాల్గొని రైతుల కావాల్సిన యూరియా సకాలంలో తెప్పించాలని అధికారులతో మాట్లాడటం జరిగింది. రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ%శీ% విఫలమయిందని విమర్శించారు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి,కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పొంతన లేని ప్రకటనలు చేస్తూ రైతులను అయోమయంలోకి నెట్టివేస్తున్నారని వారు వాపోయారు. పాలకీడు పిఎసిఎస్ లో యూరియా పక్కదారి పడుతుందని రైతులు ఆరోపిస్తున్నారని నిజమైన రైతులు అందడం లేదని ఆయన వాపోయారు గత ఐదు రోజులుగా తెల్లవారుజామున 4 గంటల నుండి లైన్ లో బారెలు తీరి ఉన్నప్పటికీ యూరియా అందడం లేదని ఆయన అన్నారు. యూరియా పక్కదారి పట్టకుండా అధికారులు జాగ్రత్త వహించి మండలంలోని రైతులందరికీ సరిపడ యూరియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఏవో చక్రవర్తితో చర్చించి సోమవారం రోజు వచ్చిన రైతులందరికీ ఆధార్ పై స్టాంప్ వేసి రేపు వీరందరికీ ఇచ్చిన తర్వాతనే వేరే వారికి సప్లై చేసే విధంగా ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. అనంతరం రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, బానోతు శ్రీను, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**హాలియా,సెప్టెంబర్8(ప్రజా జ్యోతి)**

వీధి కుక్కల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి విజ్ఞప్తి చేశారు.సోమవారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్క కాటు నుండి స్వీయ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రేబిస్ వ్యాధి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని,వీధి కుక్కలు సంచారం ఉన్న ప్రాంతాల్లో విద్యార్థులు బయటకు వచ్చినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.వీధి కుక్కకరిచినట్లయితే సబ్బుతో గట్టిగా ఒత్తి కడిగి సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ సలహాతో రేబిస్ వ్యాధి నిరోధక టీకా తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సైదులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ముసాయిదా ఓటరు, పోలింగ్ స్టేషన్ జాబితాల

## అఖిలపక్ష సమావేశంలో వెల్లడించిన జి యుగేందర్ రెడ్డి

మునుగోడు సెప్టెంబర్ 08,( ప్రజాజ్యోతి,

మునుగోడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్లకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ వివరాలు మరియు ఓటర్ల జాబితా వివరాల గురించి ఎంపీడీవో జి యుగంధర్ రెడ్డి రాజకీయ మండల పార్టీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించడం జరిగింది



# విధుల్లో చేరిన జీపీవోలు

## -మండలానికి ఎనిమిది మంది కేటాయింపు

నిడమానూరు,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)



ఃఎట్టకేలకు తిరిగి రెవెన్యూ శాఖలోకి పూర్వ వీఆర్వోలు వచ్చేశారు. ప్రభుత్వం వారిని గ్రామపాలన అధికారులుగా(జీపీవో)గా నియమించింది. గతంలో ఉన్న వీఆర్వో, వీఆర్ఏలను ఇక నుంచి జీపీవోలుగా పిలుస్తారు.అదేవిధంగా గ్రామాల్లో సోమవారం నుంచి రెవెన్యూ వ్యవస్థ పని చేస్తుంది. గతంలో గ్రామాల్లో పట్వారీలు, వీఏవోలు, వీఆర్వోలుగా ఉన్న వ్యవస్థ జీపీవో అయ్యింది. నిడమనూరు మండలంలో 29 గ్రామ పంచాయతీలకు గాను 15 రెవెన్యూ గ్రామాలున్నాయి. కానీ ప్రభుత్వం మండలంలో ఎనిమిది క్లస్టర్లుగా మాత్రమే గుర్తించి ఎనిమిది మంది జీపీవోలను నియమించింది. పోస్టింగులు పొందిన జిపివోలు సోమవారం విధుల్లో చేరుతున్న ఆర్డర్ కాఫీ తహశీల్దార్ జంగాల కృష్ణయ్య అందజేశారు. జీపీవోల నియామకంతో గ్రామాల్లో భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు. గతంలో ఉన్న వీఆర్వో, వీఆర్ఎ వ్యవస్థలను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దుచేసి ఇతర శాఖల్లోకి పంపింది. ధరణి పోర్ట్ లు అమలు చేసింది. కానీ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను గమనించిన ప్రస్తుత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను తీసుకొస్తామని హామీ ఇచ్చింది. ధరణి పోర్టులను కూడా రద్దుచేసి కొత్తగా భూభారతి అమలు చేస్తున్న విషయం విధితమే. ఈ ఏడాది జూన్ 2 నుంచి జీపీవోలను నియమిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఎట్టకేలకు కాస్త ఆలస్యంగానైనా క్లస్టర్ గ్రామాలను గుర్తించి జీపీవోలను నియమించింది. భూభారతితో భూసమస్యలను పూర్తిగా పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇటీవల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించింది. ఒక్కో గ్రామం నుంచి భూ సమస్యల పరిష్కారం కోసం వందల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. కానీ రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత, సర్వేయర్ కొరత కారణంగా భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని రైతులు వాపోతున్నారు. మండలానికి 10మంది లైసెన్స్ సర్వేయర్లను ఇటీవల నియమిం చినప్పటికీ వారు ఇంకా శిక్షణలోనే ఉన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ప్రస్తుతం ఒక్క గిర్దావర్ (ఆర్) కూడా లేదు. గతంలో ఇద్దరు ఆర్ఐలు ఉన్నప్పటికీ వారిని ఇతర మండలాలకు బదిలీ చేసే వారి స్థానంలో ఇద్దరిని ఇక్కడకు పంపి వెంటనే పూర్వ స్థానాలకు బదిలీ చేశారు. దీంతో మండలంలో రెండు ఆర్ ఐ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి.

-రెవెన్యూ క్లస్టర్... జీపీవో పేర్లు

నిడమనూరు- మాతంగి సురేశ్,తుమ్మడం -సయ్యద్ నజీర్,ముప్పారం- పీ.వీ. ప్రసాదరావు,శాఖాపురం -పరంగి సరిత,ఎర్రబెల్లి -గంటెకంప శ్రీనివాస్,వెనిగండ్ల -పాతకోటి సైదులు,మారుపాక- నందిగొండ నరేశ్ ,రేగులగడ్డ- షేక్ భాషాలు

-ఎనిమిది మంది జీపీవోలు:జంగాల కృష్ణయ్య, తహసీల్దార్

మండలంలో 15 రెవెన్యూ గ్రామాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎనిమిది క్లస్టర్ గ్రామాలుగా గుర్తించి ఎనిమిది మంది జీపీ వోలను నియమించింది. కొత్తగా నియమితు లైన జీపీవోలు సోమవారం విధుల్లో చేరారు. జీపీవోల నియామకంతో గ్రామాల్లో భూసమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుంది. .

# షీ టీమ్స్ ,సైబర్ నేరాల పై అవగాహన

పాలక వీడు, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):

ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు పాలకీడు ఎస్ ఐ కోటేష్ సోమవారం రోజున మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో షీటీమ్స్,సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఎ ఎస్ ఐ డానియల్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎ టి ఎం కార్డ్ వివరాలు, ఓ టి పి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు






సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. ఎవరైనా పాఠశాల పరిసర ప్రాంతాలలో గంజాయి విక్రయించిన, సేకరించిన,రవాణా చేసిన, సరఫరా చేసిన పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని చెప్పారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల యస్ ఓ సుజాత, కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, నాగార్జున , గురులింగం , ఉపాధ్యాయినీలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి. పాలాభిషేకం



మునుగోడు, సెప్టెంబర్,08,(ప్రజా జ్యోతి)

మునుగోడు మండల కేంద్రంలో నీ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెంబల జానయ్య ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలపై పన్ను 18 % నుంచి 12 శాతం నుంచి 5 శాతం నుండి 0% మేర వారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించి అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలుపుతూ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ పన్నుల శాతాన్ని తగ్గించడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు చాలా మేలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి తరగతి విద్యార్థిని చదువుతో పాటు, ఇతర అంశాలలో చురుకుగా ఉండే విధంగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీఎస్ ఓ విజయకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో చదువుకు సంబంధించిన అంశాల పై ప్రశ్నలు, జవాబులు అడిగారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య



కేంద్రాన్ని సందర్శించి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల సంఖ్య,, ఏఎన్ సి, ప్రసవాలు, సీజనల్ వ్యాధులు, తదిత అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారం, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఎక్కువ దరఖాస్తులు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# కార్మికులకు పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి)**

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పండు అన్నారు. సోమవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం కలకొండ బాబు అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాండు హాజరై మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో సుమారు రెండు నుండి ఆరు నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వేతనాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు నాయకులు ఉపేందర్, స్వామి, శంకర్, జయమ్మ, లింగస్వామి, శారద, అమృత, గంగయ్య, అంశమ్మ, దుర్గయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా అందించాలి .సిపిఐ

గుండాల సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):

గుండాల మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ఎస్ హరికృష్ణకు అందించి ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరిచంద్ర సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మాట్లాడుతూ కేంద్రం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని ఎండగడుతూ యూరియా కొరత నివారించకుండా నానో యూరియాను అందుబాటులోకి తెచ్చి రైతులకు అధిక భారాన్ని రైతులపై పడిందని అన్నారు ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి వరి పంటలు నష్టపోయాయి క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి వరి చేనుకు 30000 పత్తి చేనుకు 50,000 నష్టపరిహారం అందించాలని అన్నారు లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని మండలంలోని అన్నిలో లేవల్ బ్రిడ్జిలను హై లెవెల్ చేయాలని అర్హులైన వారందరికీ ఇండ్లు స్థలాలు రేషన్ కార్డులు పింఛన్లు మంజూరు చేయాలని దేవాదుల అసంపూర్తిగా వదిలేసిన కాలువలను పూర్తి చేసి తాగు



సాగునీరు అందించాలని రెండు లక్షల పైబడి ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని వడ్డీలు కట్టించుకుని రుణమాఫీ చెయ్యకపోవడం చాలా దారుణం అని అన్నారు గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనతో అభివృద్ధి కుంటుబడింది అన్నారు శానిటైజర్ లో వీధిలైట్లు ఆయా గ్రామాలలో మోరీలు తీయక అపరిశుభ్రంగా ఉండి దుర్గంధ వాసన వెదజల్లుతున్నాయని వరుణదేవుడు కరుణించడం వలన రైతులు ఎక్కువ సాగు చేశారు సరిపడ యూరియా లేక రైతులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి మండల కార్యవర్గ సభ్యులు శీను స్వామి జి వెంకన్న బక్కయ్య యాదయ్య జోసఫ్ స్వామి బిక్షం చంద్రయ్య పాల్గొన్నారు.



# పాఠశాల క్రీడా పోటీల్లో పొనుగోడు విద్యార్థుల ప్రభంజనం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి):**

మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో పొనుగోడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రభంజనం చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్సకుమారి తెలిపారు. సోమవారం పాఠశాల ప్రాంగణంలో వివిధ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో చూపించిన ప్రతిభ అమోఘమైందనీ అన్నారు. మండలంలో పొనుగోడు విద్యార్థులు చూపిన ప్రతిభ మన పాఠశాలకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. కాగా ఈ పోటీలలో కబడ్డీ అండర్ 14 బాలుర విభాగంలో ప్రథమ స్థానం, కబడ్డీ అండర్ 17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానంతో ప్రతిభ చాటగా , ఖో - ఖో అండర్ 14 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం,వాలీబాల్ క్రీడలో అండర్ 14 బాలుర విభాగంలో ద్వితీయ స్థానం,అండర్ 17 బాలుర విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు సాధించారని అన్నారు. అంతేకాకుండా ఇదే వాలీబాల్ క్రీడలో అండర్ 17



బాలికల విభాగంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుని సత్తా చాటిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇంతటి క్రీడా విజయాలను అందించడానికి విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యాన్ని అందించి ఏకలవ్యుడిలా శిక్షణ కొనసాగించిన క్రీడా ఉపాధ్యాయులు కె రాంప్రసాద్ ని పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కట్ట శ్రీను,ప్రభాకర్, శ్రీనివాస్, పంతంగి శ్రీనివాస్,నగేష్, కోటేశ్వరరావు, మణికుమారి, జ్యోతి,సుజాత,అరుణ,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు అండగా నిలుస్తాం




**మునుగోడు, సెప్టెంబర్, 08,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశం లో మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో చేపడుతున్న భూసేకరణలో దివిస్ కంపెనీ భూములను కాపాడే కుట్రలో భాగంగా పలుమార్లు అలైన్మెంట్లు భూములు మార్చారని ఆరోపించారు. దీని కారణంగా పచ్చని పంట పొలాలు చేల్క లు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతుల పక్షాన ప్రభుత్వంతో కొట్లాడడానికి తాము సిద్ధామని తెలిపారు .పేద రైతులు భూమిని కోలిపోతున్న బాధ వర్ణనాతీతం అని త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా 10 రెట్ల ధరను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగావ్యాప్తంగా యూరియా కొరత తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు తెలంగాణ కు రావలసిన యూరియాను సరైన సమయంలో అందించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు తెలంగాణ రైతాంగం పట్ల బిజెపి మంత్రులకు చిత్తశుద్ధి లేదని రైతులకు ఎలాంటి షరతులు లేకుండా యూరియాని అందించాలని డిమాండ్ చేశారు నల్లగొండ పట్టణంలోని జిఎల్ గార్డెన్ లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సూరవరం సుధాకర్ రెడ్డి సంతాపసభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునూతల రమేష్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం తీర్పారి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి బి .లాలు మండల కార్యవర్గ సభ్యులు గోసుకొండ లింగయ్య మందుల పాండు బండమీది యాదయ్య వనం వవెంకన్న ఈ ధుల కంటి కైలాస్ దుబ్బ వెంకన్న కాగితం వెంకన్న మాదగొని సత్తమ్మ దయాకర్ బండారు శంకర్ రమేష్ ఆంజనేయులు శంక తదితరులు పాల్గొన్నారు

# టీపీటీఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

## జిల్లా అధ్యక్షులుగా జె.నరసింహారావు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి)**

:తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ నూతన అధ్యక్షులుగా జె.నరసింహారావు ఎన్నికయ్యారు. మొత్తం 21 మంది సభ్యులతో కూడిన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ జిల్లా అధ్యక్షులుగా జె.నరసింహారావు,గౌరవ అధ్యక్షులుగా ఎండి.జానిమియా ,కార్యదర్శిగా ఎం.వీరయ్య,కోశాధికారిగా డి.నాగమణి,సహాయ కార్యదర్శిగా బత్తిని శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా జెఎస్.బాబు,కమిటీ సభ్యులుగా సుజాత,నర్సయ్య, మల్లిఖార్జున్,కిరణ్,శేఖర్, ఉపేందర్,రాజు,కృష్ణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ప్రైవేట్ ఉపాధ్యాయునికి హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయునికి సీనియార్టీ ఎన్రోల్మెంట్ తప్పనిసరి చేయాలని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఉపాధ్యాయునికి పింఛన్ కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో ప్రైవేట్ ఉపాధ్యాయులకు రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు,అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామన్నారు.









# గురుకులంలో పూర్వ విద్యార్థుల సహకారంతో బోర్ ఏర్పాటు



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి

బీసీ గురుకులంలోని విద్యార్థుల అవసరాల కోసం పూర్వ విద్యార్థుల సహకారంతో సోమవారం పాఠశాల ప్రాంగణంలో కొత్త బోరు వేశారని బోర్ విజయవంతం అయిందని ప్రిన్సిపల్ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నావా (నాగార్జున సాగర్ గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం) వారి సహకారంతో 2003 బ్యాచ్ కి చెందిన మునుకుంట్ల భానుప్రసాద్ సహాయం తో 2వ బోరు త్రవ్వించటం జరిగింది. అద్భుతంగా బోర్ సక్సెస్ అయ్యింది మొదట సిఐ శ్రావణ్ సహాయం తో మొదటి బోర్ నేడు రెండవ బోర్,మూడవ బోరు తో విద్యార్థులకు ఎంతో ఉపయోగం జరుగుతుందని ఆయన అన్నారు.. మా పాఠశాల అభివృద్ధి లో మావెన్నెంటే ఉండి మాకు అన్నివిధాలుగా ప్రోత్సాహం, సహకారం అందిస్తున్న గురుకుల సెక్రటరీ సైదులు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## సొంత ఖర్చులతో పిల్లలకు టై బెల్ట్ బహుకరించిన ప్రధానోపాధ్యాయుడు షేక్ మౌలానా

మఠంపల్లి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్ మౌలానా సొంత ఖర్చుతో 100 మంది విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టులు 15000



రూపాయలు వెచ్చించి ఉచితంగా బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి యొక్క తల్లిదండ్రులు డాక్టర్ షేక్ మౌలానా కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కనక తార

పాలక వీడు సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి):-



పాలక వీడు మండలం మూసి ఒడ్డు సింగారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్న కనక తార 2025 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం జరిగిందని మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య తెలిపారు. గత 16 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి, పాఠశాలల అభివృద్ధికి, పిల్లల ఉన్నత చదువులకి, తన వంతు సహకారాలు విద్యాధికారులు కనక తార ను ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు.

# ఎం పి టి సి, జడ్ పి టి సి ఓటర్ జాబితా పై అఖిల పక్ష సమావేశం

పాలక వీడు, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):



సోమవారం రోజు న పాలకవీడు మండల కేంద్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటర్ జాబితా పై అఖిలపక్ష సమావేశం ఎంపీడీవో లక్ష్మీ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ మరణించిన వారి ఓట్లను గ్రామాల వారిగా అఖిలపక్ష పార్టీని పిలిపించి,వారితో చర్చించి వారి ఓట్లను తీసివేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నర్సింగగూడెం, గుండ్లపాడు కలిపి ఒక పోలింగ్ బూత్ ఉన్నదని,అలా కాకుండా నర్సింగుల గూడెం గూడెంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. శూన్య పాడులో ప్రైమరీ స్కూల్లో మూడు పోలింగ్ బూతులు ఉన్నాయని గ్రామం అంతా ఒక దగ్గరకు వచ్చేసరికి జనం గుంపుగా ఉంటున్నారని ఆ గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రంలో ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలోని గ్రామాల్లో, నేరేడు చర్లలో ఇతర ప్రాంతాల్లో డబుల్ ఓటు కలిగిన వారిని గుర్తించి, వారిని వివరణ తీసుకుని ఎక్కడో ఒకచోటనే ఓటు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి- ఎంపీడీవో బొజ్జ సందీప్ కుమార్

చౌటుప్పల్, సెప్టెంబర్ 8 ( ప్రజా జ్యోతి



) పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని చౌటుప్పల్ ఎంపీడీవో బొజ్జ సందీప్ కుమార్ అన్నారు. సోమవారం దేవలమ్మ నాగారంలోని పల్లె దవఖానను సందర్శించి, గ్రామంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కాలువలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలని సూచించారు. వర్షాకాలం కావడంతో కాలువలన్నీశుభ్రం చేసి ఉంచాలని, లేదంటే వరదనీరు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తీసిన చెత్తను డంపింగ్‌యార్డ్‌కు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీఓ అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు చింతల శ్రీకాంత్, ఏర్పుల విజయ్ కుమార్, మారం జలంధర్ రెడ్డి తదితరులున్నారు.

# పేదలకై సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం రూపొందించాలి

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 8 ( ప్రజా జ్యోతి ):



వ్యవసాయ కార్మికులకు, పేదలకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం చేసి ఉపాధి హామీ పథకం తో పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లోడింగ్ శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు స్థానిక తహసిల్దార్ కు మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ అంబానీలకు ఊడిగం చేస్తున్నాడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్ల నుండి పెన్షన్ పెంచకుండా కొత్తవి ఇవ్వకుండా పేదలను మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. వ్యవసాయ కూలీలకు కూలి భరోసా పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వివరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజువారి వేతనం 700 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వము ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంపడి శ్రీనివాస్ మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వంగాల నాగయ్య,ఎల్లయ్య, గద్దపాటి శ్రీశైలం, సిరిపంగి లింగస్వామి, వంగాల యాదయ్య, జాల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ముసాయిదా జాబితా పై ఎంపీడీవో సమీక్ష

మఠంపల్లి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, ఓటర్ల ముసాయిదా జాబితాపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటాచారి అధ్యక్షతన వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా,ముసాయిదా ఓటర్ జాబితాకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఎంపీడీవో నాయకులకు సూచించారు. ఈ సమావేశం ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచే దిశగా జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి ఓట్లు మరియు ఇతర ఊర్లలో ఉన్న వారి ఓట్లు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవీ నాయక్,వివిధ పార్టీల అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.



# ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్ జాబితా పై అఖిల పక్ష సమావేశం





**గుండాల సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):**

సోమవారం రోజున గుండాల మండల కేంద్రంలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఓటర్ జాబితా పై అఖిలపక్ష సమావేశం ఎంపీడీవో పి దేవేంద్రరావు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ మరణించిన వారి ఓట్లను గ్రామాల వారిగా అఖిలపక్ష పార్టీని పిలిపించి,వారితో చర్చించి వారి ఓట్లను తీసివేయాలని విజ్ఞప్తి చేశారు మండలంలోని గ్రామాల్లో, నేరేడు చర్లలో ఇతర ప్రాంతాల్లో డబుల్ ఓటు కలిగిన వారిని గుర్తించి, వారిని వివరణ తీసుకుని ఎక్కడో ఒక్కచోటనే ఓటు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కార్యదర్శులు ఎంపీ ఓ సలీం శ్రీనివాస్ అసిస్టెంట్ ఏ దేవేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని, ఆర్థిక వ్యవస్థను వెన్నెముకగా భావిస్తుంది

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్:**

తలసరి ఆదాయంలో, వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకర్ల సమావేశంలో భట్టి మీడియాతో మాట్లాడారు. వార్షిక రుణ ప్రణాళికలో మొదటి క్వార్టర్లోనే 33.64 శాతం వృద్ధి సాధించిందని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు, వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వాలని బ్యాంక్ అధికారులకు సూచించారు.ఆస్తుల తాకట్టు, ఫిక్స్ డ్ డిపాజిట్లు చేయండని రైతులను ఒత్తిడి చేయవద్దని అన్నారు. వ్యవసాయ రంగాన్ని, ఆర్థిక వ్యవస్థను వెన్నెముకగా తెలంగాణ భావిస్తుందని తెలియజేశారు. రైతుల పక్షాన రుణమాఫీ, రైతు భరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశామని, రూ.30 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని పేర్కొన్నారు. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క ప్రశంసించారు.


# ఘనంగా చిల్ అడ్డ బిర్యాని హౌస్ ప్రారంభోత్సవం



## మంచి రుచులతో అన్ని రకాల వెరైటీ బిర్యానీలు,

## హౌస్ ప్రోపేటర్ సంధ్య ప్రకాష్

**నల్గొండ సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి)**




నల్లగొండ పట్టణ కేంద్రంలోని కోమటిరెడ్డి పతిక్ రెడ్డి కాలేజ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన చిల్ అడ్డ బిర్యాని హౌస్ ను సోమ వారం నల్గొండ మోజెస్ పాస్టర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిల్ అడ్డ బిర్యాని హౌస్ ప్రోపేటర్ మోజెస్ పాస్టర్ కు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం హెూటల్ యజమాని సంధ్య ప్రకాష్ మాట్లాడుతూ..మా వద్ద అన్ని రకాల వెరైటీలలో చికెన్ బిర్యానీ మరియు కూల్ డ్రింక్స్ ,టి బిస్కెట్స్, సమోసా,ల తో పాటు ఇంకా వెరైటీలు లభించును మా బిర్యాని హౌస్ ని ఒకసారి సందర్శించి రుచులను ఆస్వాదించాలని కోరారు. ఈకార్యక్రమంలో కట్ట వెంకన్న, బోగారి రామకృష్ణ ,కట్ట విజయకుమార్, వంపు సురేష్ ,గాలి జయరాజ్, శేఖర్, నాగరాజు, కృష్ణవేణి, ఎల్యమ్మ, వసుమతి, కల్పన మమత, రాజేశ్వరి, నల్గొండ వినియోగదారుల పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టులో రేవంత్ రెడ్డికి ఊరట

## బీజేపీ వేసిన పరువునష్టం పిటిషన్ కొట్టివేత

## రాజకీయ యుద్ధాలకు కోర్టులు వేదిక కాదన్న సుప్రీంకోర్టు

**హైదరాబాద్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై తెలంగాణ బీజేపీ దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. అంతేకాకుండా, రాజకీయ పోరాటాలకు న్యాయస్థానాలను వేదికగా మార్చవద్దని బీజేపీకి గట్టిగా హితవు పలికింది. కేసును కొట్టివేసిన తర్వాత కూడా వాదనలు కొనసాగించే ప్రయత్నం చేసిన బీజేపీ తరఫు న్యాయవాదిపై ప్రధాన న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రూ.10 లక్షల జరిమానా విధిస్తామని గట్టిగా హెచ్చరించారు.గతేడాది జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెంలో జరిగిన సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి దారితీశాయి. బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలో రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ఆయన చేసిన ప్రసంగం తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసిందని ఆరోపిస్తూ బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు హైదరాబాద్ ప్రజాప్రతినిధుల కోర్టులో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విచారణ చేపట్టిన ట్రయల్ కోర్టు, ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్-125 కింద కేసు విచారణ కొనసాగించవచ్చని సూచించింది. అయితే, ట్రయల్ కోర్టు ఆదేశాలను రేవంత్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు. రాజకీయ నాయ కుల ప్రసంగాల్లో అతిశయోక్తులు సహజమని, వాటిని పరువు నష్టంగా పరిగణించలేమని స్పష్టం చేస్తూ హైకోర్టు ఆ కేసును కొట్టివేసింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని స్పష్టం చేస్తూ బీజేపీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. దీంతో ఈ కేసులో రేవంత్ రెడ్డికి పూర్తి ఊరట లభించినట్లయింది.